(సమగ్ర తెలుగు డిజిటల్ దినపత్రిక)

# ప్రజావేదిక

PRAJA VEDIKA TELUGU DAILY




తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంపుటి : 4 సంచిక : 285 (కాంప్లిమెంటరీ కాపీ) ఎడిటర్:వెంకన్న 28-07 - 2026 పేజీలు : 6 Digital Edition

## కాంగ్రెస్ వైపే తెలంగాణ యువత



**బీఆర్ఎస్‌కు దూరంగా నవతరం..**
**బీజేపీ వైపు వెళ్లే అవకాశమే లేదు**
**'సంఘటన్ సృజన్' సమీక్షలో సీఎం రేవంత్‌రెడ్డి**
**బూత్ స్థాయిలో పార్టీని బలోపేతం చేయండి**
**ఎస్ఐఆర్‌పై అప్రమత్తంగా వ్యవహరించండి**
**ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ సూచన**
**తెలంగాణలో పార్టీ పరిస్థితి బాగుందంటూ కితాబు!**
**కాంగ్రెస్ వైపే తెలంగాణ యువత**

2లో

న్యూఢిల్లీ, జూలై 27 : తెలంగాణలో యువత కాంగ్రెస్ వైపే ఉన్నారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆ పార్టీ అధిష్ఠానానికి తెలిపారు. బీఆర్ఎసకు వారు పూర్తిగా దూరవుతున్నారని చెప్పారు. ఇక తెలంగాణలో ఉన్న రాజకీయ, సామాజిక వాతారవణాన్ని బట్టి యువత బీజేపీ వైపు వెళ్లే అవకాశమే లేదన్నారు.



## నేడు ట్రంప్‌తో జెలెన్‌స్కీ భేటీ

వాషింగ్టన్ : ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ మంగళవారం శ్వేతసౌధంలో అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్‌తో భేటీ అవుతారు. ఉక్రెయిన్‌పై రష్యా దాడులు తీవ్రతరం చేయడం, రష్యా ఇంధన మౌలిక సదుపాయాలపై ఉక్రెయిన్ ప్రతి దాడులు జరపడం వంటి పరిణామాల నేపథ్యంలో ఈ సమావేశం జరుగుతోంది. అమెరికా మద్దతు పొందేందుకు ఈ భేటీని జెలెన్‌స్కీ ఉపయోగించుకుంటారని తెలుస్తోంది. అమెరికా పర్యటనకు వెళ్లే ముందు జెలెన్‌స్కీ విలేకరులతో మాట్లాడుతూ రష్యాలోని ఎగుమతి టెర్మినల్, చమురు కేంద్రాలపై దాడులు చేశామని చెప్పారు. యుద్ధానికి రష్యా ఆర్థిక మద్దతు అందకుండా చేయడమే తమ ఉద్దేశమని, గౌరవప్రదమైన శాంతి స్థాపనే అంతిమ లక్ష్యమని తెలిపారు. కాగా ఇరువురు నేతలు కొద్ది రోజుల క్రితం టర్కీలో జరిగిన నాటో సదస్సు సందర్భంగా సమావేశమైన విషయం తెలిసిందే.



## మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు తక్షణమే అమలు చేయాలి

మహిళలకు 33 శాతం రిజర్వేషన్లను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ మహిళా సంఘాల ఆందోళన కొనసాగుతోంది. పార్లమెంట్, రాష్ట్ర శాసనసభలలో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ నేషనల్ కోయలిషన్ ఫర్ ఉమెన్స్ రిజర్వేషన్ (ఎన్‌సీడబ్ల్యూ ఆర్ ) ఆధ్వర్యంలో జంతర్ మంతర్ వద్ద చేపట్టిన సంయుక్త ధర్నా అచంచలమైన సంకల్పం, ఉత్సాహంతో రెండు వారాలుగా కొనసాగుతోంది. ఈ నిరసనలో ఢిల్లీ, హర్యానా, పలు ఇతర రాష్ట్రాల నుంచి మహిళలు, విద్యార్థులు, యువజన సంఘాలు, ఉద్యోగ మహిళా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.



## హైడ్రా కమిషనర్ రంగనాథ్‌ను తొలగించాలన్న హైకోర్టు..

### -స్పందించిన కవిత

పదేపదే కోర్టు ధిక్కరణకు పాల్పడటంతో
రంగనాథ్ క్షమాపణను తిరస్కరించిన హైకోర్టు
ఇది ప్రభుత్వ నిరంకుశ పోకడలకు నిదర్శనమన్న కవిత
పేదలకు, ధనికులకు వేర్వేరు న్యాయాలు ఉండకూడదన్న కవిత

హైడ్రా కమిషనర్‌గా కొనసాగుతున్న ఐపీఎస్ అధికారి ఏవీ రంగనాథ్‌ను ఆ పదవి నుంచి తక్షణమే తొలగించాలని తెలంగాణ హైకోర్టు రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించిన నేపథ్యంలో, మాజీ ఎంపీ, తెలంగాణ రక్షణ సేన వ్యవస్థాపకురాలు కల్వకుంట్ల కవిత 'ఎక్స్' వేదికగా స్పందించారు. 2లో




## దద్దరిల్లిన పార్లమెంట్

న్యూఢిల్లీ బ్యూరో

నీట్ పేపర్ లీక్, విద్యావ్యవస్థలో వైఫల్యాలకు వ్యతిరేకంగా విద్యార్థులు, యువత చేపట్టిన పార్లమెంట్ మార్చ్ లో పోలీసుల క్రూరత్వాన్ని నిరసిస్తూ ప్రతిపక్షాలు ఆందోళన బాట పట్టాయి. దీంతో పార్లమెంట్ దద్దరిల్లింది. ఉభయసభలు వాయిదాల పర్వం తొక్కాయి. సోమవారం లోక్‌సభను స్పీకర్ ఓం బిర్లా ప్రారంభించారు. వెంటనే ప్రశ్నోత్తరాలను నిర్వహించేందుకు ప్రయత్నించగా ప్రతిపక్ష ఎంపీలు ఆందోళన చేపట్టారు. నీట్ అంశం, విద్యార్థుల పట్ల పోలీసుల చర్యపై తక్షణమే చర్చ జరపాలని డిమాండ్ చేస్తూ వెల్‌లోకి దూసుకెళ్లారు. 2లో



## కేంద్రం ఒప్పందాన్ని ఉల్లంఘిస్తోంది

న్యూఢిల్లీ బ్యూరో:కేంద్ర ప్రభుత్వం ఒప్పందాన్ని ఉల్లంఘిస్తోందని, అలాగైతే మళ్లీ ఆందోళన చేపడతామని కొనసాగుతున్న పోలీస్ చర్యపై కేంద్రానికి సీజేపీ అల్టిమేటం జారీ చేసింది. 2లో



## కబ్జాదారుల నుంచి కాపాడాను: తనను తొలగించాలన్న హైకోర్టు ఆదేశాలపై హైడ్రా కమిషనర్ రంగనాథ్ స్పందన

హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్‌ను తొలగించాలని హైకోర్టు ఆదేశం
ఆయనపై 63 కోర్టు ధిక్కరణ కేసులు ఉండటంతో ఈ నిర్ణయం
లక్షల కోట్ల ప్రభుత్వ ఆస్తులు కాపాడానని వివరణ ఇచ్చిన రంగనాథ్
భూమాఫియానే తనపై తప్పుడు కేసులు పెట్టిందని ఆరోపణ

హైడ్రా కమిషనర్ పదవి నుంచి తనను తొలగించాలన్న హైకోర్టు ఆదేశాలపై ఐపీఎస్ అధికారి ఏవీ రంగనాథ్ స్పందించారు. రాజ్యాంగ స్ఫూర్తితో ప్రభుత్వ ఆస్తులు, చెరువులు, పార్కులను కాపాడటమే లక్ష్యంగా తాను పనిచేశానని ఆయన తెలిపారు. 2లో

# కొత్తపేట రైతు వేదికలో వైభవంగా విత్తన మేళా ప్రారంభం.





బయ్యారం,ప్రజా వేదిక న్యూస్,జులై 27.

బయ్యారం మండలం కొత్తపేట రైతు వేదికలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో విత్తన మేళాను వ్యవసాయ అధికారి కే.రాజు సోమవారం ప్రారంభించారు.విత్తనాల విక్రయం నేటి నుంచి మూడు రోజుల పాటు జరగనుందని తెలిపారు.ఎల్‌నినో ప్రభావం వల్ల తక్కువ వర్షపాతం,కరువు పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ఆరుతడి పంటల సాగును ప్రోత్సహించేందుకు పెసర,కంది, మినుము వంటి ఐడి పంటల విత్తనాలను రైతులకు అందుబాటులో ఉంచామన్నారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు ఫయాజ్,నాగరాజు,అఖిల్ పాల్గొని రైతులకు అందుబాటులో ఉన్న విత్తనాల వివరాలు రైతులకు తెలియజేశారు.ఈ సందర్భంగా ఏఓ రాజు మాట్లాడుతు మార్కెట్‌లో నకిలీ విత్తనాల బారిన పడకుండా ప్రభుత్వ గుర్తింపు పొందిన కేంద్రాల నుంచే విత్తనాలు సేకరించాలని, కొనుగోలు రసీదులను భద్రపరుచుకోవాలని రైతులకు సూచించారు.ఎల్నినో కారణంగా వర్షాభావ పరిస్థితి ఏర్పడే అవకాశం ఉన్నందున తక్కువ కాల పరిమితి తో చేతికొచ్చే,ప్రభుత్వం బోనస్ ఇచ్చే 7 రకాల వరి విత్తనాలు మాత్రమే రైతులు పండించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో రైతులు,విత్తన డీలర్లు పాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు పౌష్టిక అల్పాహారం పంపిణీ

బోనకల్, జూలై 27 ప్రజావేదిక ప్రతినిధి సుమన్.

బోనకల్ మండల పరిధిలో గల ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణతో పాటు వారి పోషకాహార స్థాయిని మెరుగుపరిచే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం, హరే రామ హరే కృష్ణ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు పౌష్టికాహారం అందించే కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఇందులో భాగంగా సోమవారం బోనకల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు అల్పాహారంగా రాగి ఇడ్లీ, సాంబారు పంపిణీ చేశారు,ఈ కార్యక్రమంలో బోనకల్ ఉప సర్పంచ్ బాణావత్ కొండ, గ్రామపంచాయతీ సిబ్బంది, కళాశాల ప్రిన్సిపల్ శ్రీమతి నళిని శ్రీ పాల్గొని విద్యార్థులకు స్వయంగా అల్పాహారం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, విద్యార్థులకు సమతుల్యమైన పౌష్టికాహారం అందించడం ద్వారా వారి శారీరక, మానసిక వికాసానికి తోడ్పాటు లభిస్తుందని తెలిపారు. రాగి వంటి పోషక విలువలు అధికంగా ఉన్న ఆహార పదార్థాలను అందించడం వల్ల విద్యార్థుల్లో ఆరోగ్యం మెరుగుపడి, చదువుపై



ఏకాగ్రత పెరుగుతుందని పేర్కొన్నారు.విద్యార్థులు ఈ కార్యక్రమంపై ఆనందం వ్యక్తం చేస్తూ, ప్రభుత్వం మరియు హరే రామ హరే కృష్ణ ఫౌండేషన్‌కు కృతజ్ఞతలు తెలిపారు. కళాశాలలో ఇలాంటి పౌష్టికాహార కార్యక్రమాలు నిరంతరం కొనసాగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు జోనతాన్ బాబు, రాజేంద్ర కుమార్, లక్ష్మీకాంతం పద్మావతి, రామకృష్ణ, రమేష్, రాజేంద్ర, తిరుపతి రావు, ప్రియ కుమార్ రెడ్డి, మురళీకృష్ణ, యశోద, శాంతి ప్రియ, లైబ్రరీన్ మోహన్, యుడిసి మదర్ సాహెబ్, జశ్వంత్, బుజ్జమ్మ, అరుణ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## తెలంగాణ జర్నలిస్టుల జట్టుకు మంత్రి పొంగులేటి అభినందనలు.

**ఏపీలో క్రికెట్ టోర్నీ విజేతగా తెలంగాణ స్పోర్ట్స్ జర్నలిస్టుల టీమ్ కెప్టెన్ గా వ్యవహరించిన ఖమ్మం జర్నలిస్ట్ మానుకొండ రవికిరణ్‌కు ప్రత్యేక ప్రశంసలు.**

ఖమ్మం జులై 27 ప్రజా వేదిక న్యూస్ :

ఆంధ్రప్రదేశ్ స్పోర్ట్స్ జర్నలిస్టుల అసోసియేషన్ ఆధ్వర్యంలో విజయవాడ లయోలా కాలేజీ మైదానంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్‌లో విజేతగా నిలిచిన తెలంగాణ స్పోర్ట్స్ జర్నలిస్టుల జట్టుకు తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి



శ్రీనివాసరెడ్డి హృదయపూర్వక అభినందనలు తెలిపారు.ఈ జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరించి విజయాన్ని అందించిన ఉమ్మడి ఖమ్మం జిల్లా హెచ్ఎంటీవీ ప్రతినిధి మానుకొండ రవికిరణ్ ను మంత్రి పొంగులేటి ప్రత్యేకంగా ప్రశంసించారు. మన ఖమ్మం జిల్లాకు చెందిన విలేకరి సారథ్యంలో తెలంగాణ జట్టు అంతర్రాష్ట్ర స్థాయిలో ఛాంపియన్‌గా నిలవడం గర్వకారణమని కొనియాడారు.క్రీడలు మానసికోల్లాసంతో పాటు జర్నలిస్టుల మధ్య ఐక్యతను, రెండు రాష్ట్రాల ప్రతినిధుల మధ్య స్నేహ సంబంధాలను బలోపేతం చేస్తాయని స్పష్టం చేశారు. భవిష్యత్తులోనూ తెలంగాణ స్పోర్ట్స్ జర్నలిస్టుల జట్టు ఇలాంటి విజయాలను మరెన్నో సాధించాలని ఆకాంక్షించారు.

## చిరునోముల పాఠశాలలో అల్పాహార కార్యక్రమాన్ని ప్రారంభించిన సర్పంచ్.

బోనకల్, జూలై 27 (ప్రజా వేదిక ప్రతినిధి):

బోనకల్ మండలంలోని చిరునోముల ప్రభుత్వ పాఠశాలలో అల్పాహార కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ అనుమోలు చంద్రకళ ప్రారంభించారు.ఈ సందర్భంగా సర్పంచ్ స్వయంగా విద్యార్థులకు అల్పాహారం వడ్డించి, వారితో ఆప్యాయంగా ముచ్చటించారు.




పౌష్టికాహారం తీసుకోవడం వల్ల ఆరోగ్యం మెరుగుపడి, చదువులో మంచి ఫలితాలు సాధించవచ్చని విద్యార్థులకు వివరించారు. ప్రతిరోజూ అల్పాహారం తీసుకుని ఆరోగ్యంగా ఎదగాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, గ్రామ ప్రజాప్రతినిధులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## తిరుమలాపురం గ్రామశీ లో జలసిరి గ్రామసభలో నీటి సంరక్షణపై చర్చ.



చింతకాని, జూలై 27 (ప్రజా వేదిక ప్రతినిధి):

చింతకాని మండలంలోని తిరుమలాపురం గ్రామపంచాయతీ కార్యాలయంలో సోమవారం జలసిరి కార్యక్రమంలో భాగంగా గ్రామసభ నిర్వహించారు. ఈ గ్రామసభకు ముఖ్య అతిథిగా గ్రామ సర్పంచ్ చాపలమడుగు వీరబాబు హాజరై నీటి సంరక్షణ, భూగర్భ జలాల పెంపు, వ్యవసాయాభివృద్ధికి చేపట్టాల్సిన చర్యలపై గ్రామస్థులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా వ్యవసాయ కుంటలు, బోర్‌వెల్ రీఛార్జ్ కుంటలు, కమ్యూనిటీ ఇంకుడు కుంటల నిర్మాణం ద్వారా వర్షపు నీటిని నిల్వ చేసి భూగర్భ జలాలను పెంపొందించడంతో పాటు రైతులకు సాగునీటి సమస్యలను తగ్గించవచ్చని వివరించారు. ప్రభుత్వ మార్గదర్శకాలను అనుసరించి ప్రతి గ్రామస్థుడు నీటి సంరక్షణలో భాగస్వామి కావాలని సర్పంచ్ పిలుపునిచ్చారు.

గ్రామాభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ, భవిష్యత్ తరాలకు నీటి వనరులను కాపాడేందుకు జలసిరి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి ఉమారాణి, గోగుల నరసింహారావు, బండి సైదులు, మడిపల్లి నారాయణ, మడిపల్లి సైదులు, మరీదు మధు, భూపతి రావు, మరీదు రాము, చింతల రామకృష్ణ, గోదా ప్రసాద్, గ్రామపంచాయతీ సిబ్బంది, రైతులు, గ్రామ పెద్దలు, యువత, గ్రామస్థులు పాల్గొన్నారు.

## కోమట్లగూడెం పాఠశాలలో అల్పాహార కార్యక్రమాన్ని ప్రారంభించిన సర్పంచ్.



చింతకాని, జూలై 27 (ప్రజా వేదిక ప్రతినిధి):

చింతకాని మండలంలోని కోమట్లగూడెం ప్రభుత్వ పాఠశాలలో అల్పాహార కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ కొండూరి పరిశుద్ధరావు ప్రారంభించారు.ఈ సందర్భంగా సర్పంచ్ స్వయంగా విద్యార్థులకు అల్పాహారం వడ్డించి, వారితో ఆప్యాయంగా ముచ్చటించారు. పౌష్టికాహారం తీసుకోవడం వల్ల ఆరోగ్యం మెరుగుపడి, చదువులో మంచి ఫలితాలు సాధించవచ్చని విద్యార్థులకు వివరించారు. ప్రతిరోజూ అల్పాహారం తీసుకుని ఆరోగ్యంగా ఎదగాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, గ్రామ ప్రజాప్రతినిధులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో అల్పాహార కార్యక్రమాన్ని ప్రారంభించిన గ్రామ సర్పంచ్ వీరబాబు.




చింతకాని, జూలై 27 (ప్రజా వేదిక):

చింతకాని మండలంలోని తిరుమలాపురం ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థుల కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఉదయపు అల్పాహార (టిఫిన్) కార్యక్రమాన్ని సోమవారం గ్రామ సర్పంచ్ చాపలమడుగు వీరబాబు ప్రారంభించారు.ఈ సందర్భంగా సర్పంచ్ వీరబాబు మాట్లాడుతూ, విద్యార్థులకు పోషకాహారంతో కూడిన అల్పాహారం అందించడం ద్వారా వారి ఆరోగ్యం మెరుగుపడటంతో పాటు చదువుపై మరింత ఏకాగ్రత పెరుగుతుందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న ప్రతి విద్యార్థి ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని, తల్లిదండ్రులు కూడా పిల్లలను ప్రతిరోజూ పాఠశాలకు పంపించాలని సూచించారు.అనంతరం విద్యార్థులకు స్వయంగా అల్పాహారం వడ్డించి వారితో కలిసి మాట్లాడి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమం ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి, విద్యార్థుల సంక్షేమానికి దోహదపడుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు స్వాతి మేడం, పాఠశాల సిబ్బంది బెల్లంకొండ పుల్లయ్య, గ్రామపంచాయతీ సిబ్బంది చాపలమడుగు సైదులు, ఐతం సీతారాములు,విద్యార్థులు, తల్లిదండ్రులు మరియు గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## చిన్నమండవ గ్రామంలో దోమల నివారణకు ఫాగింగ్ నిర్వహణ.

**చింతకాని, జూలై 27 (ప్రజా వేదిక):**



చింతకాని మండలంలోని చిన్నమండవ గ్రామంలో దోమల నివారణ చర్యల్లో భాగంగా సోమవారం సాయంత్రం గ్రామ సర్పంచ్ పర్సా రామ్‌చంద్రరావు ఆధ్వర్యంలో ఫాగింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, వర్షాకాలంలో డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు ప్రబలకుండా గ్రామంలో ఫాగింగ్ చేపట్టినట్లు తెలిపారు. ప్రజలు తమ ఇళ్ల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. గ్రామ ప్రజల ఆరోగ్య రక్షణ కోసం అవసరమైన పారిశుధ్య చర్యలను నిరంతరం చేపడతామని సర్పంచ్ పర్సా రామ్‌చంద్రరావు తెలిపారు.

## ఆంధ్ర నుంచి అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండు టిప్పర్లు పట్టివేత



**నేలకొండపల్లి జూలై 27 ప్రజా వేదిక న్యూస్**

తిరుమలాపురం గ్రామం నందు పెట్రోలింగ్ చేయుచుండగా చెరువు మాదారం క్రాస్ రోడ్డు వద్దకు రాగా చెరువుమాదారం వైపు నుండి రెండు టిప్పర్లు రాగా వాటిని ఆపి తనిఖీ చేయగా అవి ఇసుకలోడుతో ఉండి ఆంధ్రప్రదేశ్ నుండి అక్రమంగా, దొంగతనంగా ఎలాంటి బిల్లులు లేకుండా తరలిస్తున్నట్లు గుర్తించి వాటి డ్రైవర్లను 1) ఎస్.కె షబ్బీర్ గండేపల్లి గ్రామం కంచికంచెర్ల మండలం,ఎన్టీఆర్ జిల్లా, 2) అరిగెల భూలక్ష్మి నారాయణ, కొడవటికల్లు గ్రామం చందర్లపాడు మండలం ఎన్టీఆర్ జిల్లా వాటి ఓనర్లు 1) గంగవరపు సాంబశివరావు జగ్గయ్యపేట టౌన్, 2) దోప్పలపూడి శివరావు, కొడవటి గ్రామం,చందర్లపాడు మండలం, ఎన్టీఆర్ జిల్లా,అను నలుగురు ముద్దాయిలను మరియు రెండు ఇసుక టిప్పర్లను ఒక బైకును స్వాధీనపరచుకొని రిమాండ్కు తరలించనైనది ఎవరైనా అక్రమంగా ఇసుకను తరలిస్తున్నట్లయితే వారిపై చట్టరీత్యా కఠినంగా చర్యలు తీసుకొనబడును అని నెలకొండపల్లి ఎస్సై పి శ్రీనివాస రెడ్డి, తెలియజేశారు.

## స్టేషన్ బెయిలు ను రద్దుచేసి నిందితులను రిమాండ్ చేయండి : జిల్లా కలెక్టర్ కు వినతి



**ఖమ్మం, జూలై 27 ప్రజా వేదిక న్యూస్**

ఖమ్మం స్థానిక రామచంద్రయ్య నగర్ ( మమత హాస్పిటల్ రోడ్డు ) లో ఇటీవల మహిళలపై పాషవికా దాడి చేసిన నిందితులను ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు ఉండగా స్టేషన్ బెయిల్ ఇవ్వడం తగదని దీనిని రద్దు చేసి , వెంటనే నిందితులను రిమాండ్ కు తరలించాలని కోరుతూ బాధితులు బానోతు కళావతి , లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు బానోతు భద్రు నాయక్ తో కలిసి సోమవారం గ్రీవెన్స్ సందర్భంగా జిల్లా కలెక్టర్ కు వినతి పత్రాన్ని సమర్పించారు. విజిలెన్స్ అండ్ మనీ మానిటరింగ్ కమిటీ ద్వారా జిల్లా చైర్మన్ హోదాలో ఇలాంటి కేసులపై విచారణ జరపాలని వినతి పత్రంలో మనవి చేశారు. అదేవిధంగా బాధితులకు నష్టపరిహారం అందటంలో జాప్యం జరుగుతున్న దానిని నివారించి , సకాలంలో ఆ పరిహారాన్ని చెల్లించాలని కోరారు. కేసు అనంతరం కూడా బాధితులను నిందితులు బెదిరించే అవకాశాలున్న దృష్ట్యా ఇలాంటి కేసులపై ప్రత్యేక దృష్టి సారించాలని మనవి చేశారు. వినతి పత్రం సమర్పించిన బృందంలో బాధితులు ఈరమ్మ, బుజ్జి తదితరులున్నారు.

# కరువుపై 'జలసిరి' సమరం
# తిరుమలాయపాలెంలో అత్యవసర గ్రామసభలు

**తిరుమలాయపాలెం జూలై 27 ( ప్రజా వేదిక )**
**న్యూస్ ప్రతినిధి కూరపాటి ఉపేందర్**

ప్రస్తుతం నెలకొన్న ప్రతికూల వాతావరణ పరిస్థితులు, వర్షాభావ ప్రభావంపై మండల యంత్రాంగం యుద్ధప్రాతిపదికన స్పందించింది. భవిష్యత్తులో సాగు, తాగునీటి సంక్షోభాన్ని ముందే పసిగట్టిన అధికారులు.. ప్రజాప్రతినిధులను అప్రమత్తం చేస్తూ మండల పరిధిలోని పలు కీలక గ్రామాల్లో అత్యవసర గ్రామసభలను నిర్వహించారు. 'జలసిరి' పథకం ద్వారా ప్రతి ఎకరాన్ని పచ్చగా మార్చేందుకు, భూగర్భ జలాలను పటిష్టం చేసేందుకు ఈ సభలు వేదికగా మారాయి.

**సర్పంచుల సారథ్యంలో అవగాహన సదస్సులు**

మండలంలోని తిరుమలాయపాలెం, పిండిప్రోలు , కాకరవాయి, జూపెడ గ్రామాల్లో ఆయా గ్రామాల సర్పంచుల ఆధ్వర్యంలో ఈ అత్యవసర గ్రామసభలు జరిగాయి. మారుతున్న వాతావరణ పరిస్థితుల వల్ల తలెత్తే నీటి ఎద్దడిని తట్టుకోవడానికి వంద శాతం ఉచిత సబ్సిడీతో నిర్మించే ఫామ్ పాండ్లు (నీటి గుంటలు), ప్రతి





ఇంటికీ ఇంకుడు గుంతల ప్రాధాన్యతపై రైతులకు క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించారు. వర్షపు నీటిని ఒడిసి పట్టుకోవడం ద్వారానే పొలాలకు జీవం వస్తుందని, ఈ సువర్ణావకాశాన్ని చిన్న, సన్నకారు రైతులందరూ ఉపయోగించుకోవాలని సర్పంచులు పిలుపునిచ్చారు.

**యుద్ధప్రాతిపదికన దరఖాస్తుల స్వీకరణ**

ప్రభుత్వం ఆగస్టు 15వ తేదీని డెడ్‌లైన్‌గా విధించిన నేపథ్యంలో, గ్రామసభలకు హాజరైన రైతుల నుంచి ఉపాధి హామీ జాబ్ కార్డులు, భూమి వివరాల పరిశీలన ప్రక్రియను వేగవంతం చేశారు. వాతావరణ మార్పుల వల్ల పంటలు ఎండిపోయే ప్రమాదం ఉన్నందున, సొంత పొలంలో ఫామ్ పాండ్ ఉంటే పంటను కాపాడుకోవచ్చని అధికారులు రైతులకు వివరించారు. ఈ గ్రామసభల్లో స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామపంచాయతీ కార్యదర్శులు, వ్యవసాయ, ఉపాధి హామీ క్షేత్రస్థాయి సిబ్బంది మరియు పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొని విజయవంతం చేశారు.

# తిరుమలాయపాలెం మండలంలో వరుస చోరీలు కలకలం..

## -పిండిప్రోలు, బీరోలు తర్వాత కాకరవాయిలో మరో భారీ చోరీ

**తిరుమలాయపాలెం, జూలై 27.**
**( ప్రజా వేదిక ) న్యూస్ ప్రతినిధి కూరపాటి ఉపేందర్**

తిరుమలాయపాలెం మండలంలో వరుసగా చోటుచేసుకుంటున్న చోరీలు ప్రజలను తీవ్ర భయాందోళనకు గురిచేస్తున్నాయి. ఇటీవల పిండిప్రోలు, బీరోలు గ్రామాల్లో దొంగతనాలు జరగగా, తాజాగా కాకరవాయి గ్రామంలో మరో భారీ చోరీ వెలుగులోకి రావడంతో గ్రామస్తుల్లో ఆందోళన మరింత పెరిగింది.కాకరవాయి గ్రామానికి చెందిన బురగోమ్ముల సతీష్ నివాసంలో గుర్తుతెలియని దుండగులు చోరీకి పాల్పడ్డారు. ఇటీవల కుటుంబంలో కూతురు ఫంక్షన్ నిర్వహించి వచ్చిన కట్నానికి సంబంధించిన నగదు, బంగారాన్ని లక్ష్యంగా చేసుకుని ఈ చోరీ చేసినట్లు బాధిత



కుటుంబ సభ్యులు తెలిపారు.

బాధితుడి వివరాల ప్రకారం, దొంగలు సుమారు 6 తులాల బంగారు తాడుతో పాటు రూ.1 లక్ష నగదు అపహరించినట్లు సమాచారం. ఉదయం ఇంట్లో వస్తువులు చిందరవందరగా కనిపించడంతో చోరీ జరిగిన విషయం గుర్తించిన కుటుంబ సభ్యులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు.సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి తిరుమలాయపాలెం ఎస్సైలు కూచిపూడి జగదీష్ కాసర్ల రాజయ్య పోలీసులు చేరుకుని ఆధారాలు సేకరించారు. క్లూస్ టీం సహాయంతో పరిశీలనలు నిర్వహించి కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. చోరీకి పాల్పడిన దుండగులను గుర్తించేందుకు ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలుస్తోంది.ఇటీవల మండలంలోని పిండిప్రోలు, బీరోలు గ్రామాల్లో జరిగిన చోరీల తర్వాత మరోసారి కాకరవాయిలో దొంగతనం జరగడంతో ప్రజలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రాత్రి వేళల్లో పోలీసు గస్తీని మరింత బలోపేతం చేసి, వరుస చోరీలకు పాల్పడుతున్న దుండగులను త్వరితగతిన అరెస్టు చేయాలని గ్రామస్తులు పోలీసు అధికారులను కోరుతున్నారు. బాధితుల ఫిర్యాదు మేరకు తిరుమలాయపాలెం ఎస్సై కూచిపూడి జగదీష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేసినట్లు తెలిపారు

# ప్రభుత్వ పాఠశాలలో ఆకతాయిల అరాచకం.



## -ఎంఈఓ పర్యవేక్షణపై యుఎస్ఎఫ్ఐ అసంతృప్తి

**ఖమ్మం, జూలై 27**
**ప్రజా వేదిక న్యూస్**

ఖమ్మం పట్టణంలోని ఓ ప్రభుత్వ పాఠశాల ఆవరణలో ఆకతాయిలు మద్యం సేవించి బీరు సీసాలను తరగతి గదులు, కార్యాలయ గదుల్లోకి విసిరివేయడం తీవ్ర ఆందోళనకరమని భారత ఐక్య విద్యార్థి ఫెడరేషన్ (యుఎస్ఎఫ్ఐ) జిల్లా కార్యదర్శి బొట్ల సాగర్ పేర్కొన్నారు.

పాఠశాలల భద్రత, పర్యవేక్షణలో అధికారుల నిర్లక్ష్యం కారణంగానే ఇలాంటి అసాంఘిక ఘటనలు జరుగుతున్నాయని ఆయన విమర్శించారు. ఘటనపై స్పందించాలని అర్బన్ ఎంఈఓను సంప్రదించినా స్పందించకపోవడం బాధ్యతారాహిత్యానికి నిదర్శనమన్నారు.

పాఠశాలల్లో భద్రతను కట్టుదిట్టం చేయడంతో పాటు, ఘటనపై పూర్తి స్థాయిలో విచారణ జరిపి ఆకతాయిలపై చర్యలు తీసుకోవాలని, విధుల్లో నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్న ఖమ్మం అర్బన్ ఎంఈఓపై ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని యుఎస్ఎఫ్ఐ డిమాండ్ చేసింది. అలాగే పాఠశాలల పరిసరాల్లో అసాంఘిక శక్తుల సంచారాన్ని అరికట్టేందుకు పోలీసు, విద్యాశాఖ అధికారులు సమన్వయంతో చర్యలు చేపట్టాలని కోరింది.

